ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

2018 సంవత్సరంను తెలుగు భాషా వికాస సంవత్సరంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (వారసత్వము మరియు అధికార భాషా) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.78 **తేది : 16-02-2018**

క్రింది వాటిని పరిశీలించండి.

ముఖ్య కార్యనిర్వాహణాధికారి, సృజనాత్మకత, సాంస్కృతిక మరియు భాషా సమితి, విజయవాడ వారి ఇ-దస్త్రం సంఖ్య 12021/3/2018. తేది : 04-01-2018

ఉత్తర్వు : -

గౌరవ ముఖ్యమంత్రి తేదీ: 01-01-2018 న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన విజయవాడ పుస్తక మహోత్సవ ప్రారంభ కార్యక్రమములో పాల్గొని 2018వ సంవత్సరమును తెలుగు భాషా వికాస సంవత్సరముగా ప్రకటించవలసినది అని, తద్వారా తెలుగు భాషా పరిరక్షణకు, అభివృద్ధికి, పరివ్యాప్తికి అవసరమైన కార్యక్రమములను రూపొందించి అమలు చేయుటకు అవసరమైన చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనదని పై సూచిక ద్వారా ముఖ్య కార్యనిర్వాహణాధికారి, సృజనాత్మకత, సాంస్కృతిక మరియు భాషా సమితి, విజయవాడ వారు ప్రభుత్వానికి నివేదిస్తూ తదనుగుణమైన ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయవలసినదిగా కోరడమైనది.

2. **పై విషయమును జాగ్రత్తగా పరిశీలించన తరువాత ప్రభుత్వము 2018వ సంవత్సరమును "తెలుగు భాషా వికాస సంవత్సరము" గా ప్రకటన చేయుటకు నిర్ణయించడమయినది.**

3. **కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018వ సంవత్సరమును తెలుగు భాషా వికాస సంవత్సరంగా ఈ ఉత్తరువు ద్వారా ప్రకటించడమయినది.**

4. **ముఖ్య కార్యనిర్వాహణాధికారి, సృజనాత్మకత, సాంస్కృతిక మరియు భాషా సమితి, విజయవాడ వారు ఈ ఉత్తర్వులను అనుసరించి తెలుగు భాష పరిరక్షణకు, అభివృద్ధికి, పరివ్యాప్తికి అవసరమైన కార్యక్రమాలను రూపొందించి సంవత్సరము పొడవున అమలు చేయవల్సిందిగా ఆదేశించడమయినది. ఈ క్రమములో, ప్రస్తుత అమలులో ఉన్న నియమనిబంధనలకు లోబడి కార్యక్రమములను అమలుచేయవలసినదిగా ఆదేశించడమైనది.**

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

ముఖేష్ కుమార్ మీనా,
ప్రభుత్వ కార్యదర్శి.

క్రిందివారికి :-

1. **ముఖ్య కార్యనిర్వాహణాధికారి,**
   సృజనాత్మకత, సాంస్కృతిక మరియు భాషా సమితి, విజయవాడ.
2. **సచివాలయములోని అన్ని శాఖలకు,**
3. **శాఖధిపతులందరికి,**
4. **అన్ని జిల్లాల కలెక్టర్లుకు.**

నకలు :

1. **వ్యక్తిగత కార్యదర్శి, ముఖ్యమంత్రి గారి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి.**
2. **వ్యక్తిగత కార్యదర్శి, పర్యాటక శాఖ మంత్రి గారికి,**
3. **వ్యక్తిగత కార్యదర్శి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి.**
4. **వ్యక్తిగత కార్యదర్శి, ప్రభుత్వ కార్యదర్శి పర్యాటక శాఖ.**

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి